1953
నవంబర్, 16

## సురేంద్ర సింగ్ మరియు ఇతరులు
## వర్సెస్
## ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం
## [ముఖేర్జీ, వివియాన్ బోస్ మరియు భగవతి న్యాయమూర్తులు]

ఆచరణ – తీర్పు – ఇద్దరు న్యాయమూర్తులచే కేసు విచారణ – తీర్పు ఇద్దరి ద్వారా సంతకము చేయబడినది – వారిలో ఒకరి మరణం –మరొకరు వెలువరించిన తీర్పు – తీర్పు యొక్కచెల్లుబాటు – అల్లహాబాద్ హైకోర్టు రూల్సు , 1952 ,సంపుటి (చేప్). VII, rr. 1–4.

ఎక్కడైతే ఒక కేసును ఇద్దరు న్యాయమూర్తులగల ధర్మాసనం విచారించి ఆ తీర్పుపై వారిద్దరూ సంతకం చేసారు కానీ ఇద్దరిలో ఒక న్యాయమూర్తి మరణాంతరం మరొక న్యాయమూర్తి కోర్టులో తీర్పుని వెలువరించారు. తేల్చినది: ఏమనగా ఈ తీర్పు చెల్లదు అని మరియు పునర్విచారణ చేయవలసి వున్నట్లు తేల్చడము అయినది .

తీర్పు అనేది బహిరంగ న్యాయస్థానంలో పార్టీలు మరియు మొత్తము ప్రపంచము ముందు ప్రకటించిన మరియు అందచేసిన అంతిమ కోర్టు "నిర్ణయము". మరియు న్యాయమూర్తులు తీర్పుని 'వెలువరించే' వరకు తమ తుది నిర్ణయం మార్చుకునే హక్కుని కలిగి ఉన్నారు.

గోకల్ చంద్ సంస్థ v. నంద్ రామ్ సంస్థ (ఏ.అయి.ఆర్ 1938 పిసి 292) మరియు

మహమ్మద్ అకిల్ v.అసదున్నిస్సా బీబ(9 డబలుయు.ఆర్ 1 ఎఫ్.బి) సూచించబడింది

**తీర్పు:**

క్రిమినల్ అప్పీల్ అధికార పరిధి: 1953వ సంవత్సరపు క్రిమినల్ అప్పీల్ నం. 34.

ఈ అప్పీలు 5 జనవరి , 1953 అలహాబాద్ హైకోర్టు (లక్నో బెంచ్) , లక్నో (గౌరవ న్యాయమూర్తులు కిద్వాయ్ మరియు భార్గవ )1952 వ సంవత్సరపు క్రిమినల్ అప్పీల్ రిజిస్టర్ నం. 24 నాటి జడ్జిమెంట్ మరియు ఉత్తర్వుల నుండి మరియు 1952 వ సంవత్సరపు మరణ శిక్ష రిజిస్టర్ 4 వ

నంబర్ అయిన సీతాపూర్ సెషన్స్ జడ్జి కోర్టు లోని 1951వ సంవత్సరపు 97 వ నెంబరు సెషన్స్ కేసు గా నమోదు కాబడిన 1952 జనవరి 19వ తేదీ నాటి తీర్పు మరియు ఉత్తర్వు నుండి ఉద్భవించింది.

జై గోపాల్ సేథి ( కె.పి. గుప్తా తో సహా) అప్పీలుదారు కోసం.

జి. సి. మాతుర్ మరియు ఓంకర్ నాథ్ శ్రీవాస్తవ.ప్రతివాది కోసం.

1953 నవంబర్ 16న కోర్టు తీర్పు వెలువరించినది గౌరవ న్యాయమూర్తి బోసు: మా ముందు ముగ్గురు అప్పీలుదారులు ఉన్నారు. అందరి పైనా బాబూసింగ్ హత్యకు సంబంధించి విచారణ జరిగింది. వీరిలో సురేంద్ర సింగ్ ఒక్కడీనే హత్యకు దోషి గా నిర్ధారింపబడి మరణశిక్ష విధించారు. మిగతా ఇద్దరిని సెక్షన్ 225, బారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ ) కింద దోషులుగా నిర్ధారించారు. ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , మరియు రూ200 జూర్మాన విదించడము అయినది.

ముగ్గురూ అలహాబాద్ (లక్నో బెంచ్ )లోని హైకోర్టును అప్పీలు ద్వారా ఆశ్రయించారు మరియు అప్పీల్ 1952 డిసెంబర్ 11వ తేదీన గౌరవ న్యాయమూర్తులు కిద్వాయ్ మరియు భార్గవ విచారించారు. తీర్పు రిజర్వ్ చేయబడింది. తీర్పు వెలువడక ముందే గౌరవ న్యాయమూర్తి భార్గవ అలహాబాద్‌కు బదిలీ అయ్యారు. అక్కడ అతను తన మరియు అతని సోదర జడ్జి తరపున ఉద్దేశించబడిన "తీర్పు"ని నిర్దేశించాడు , అంటే అది ఉమ్మడి తీర్పుగా ఉద్దేశించబడింది: అతను "నేను"అని కాకుండా "మేము" అనే సర్వనామం ఉపయోగించారు. అతను "తీర్పు" యొక్క ప్రతి పేజీలో అలాగే చివరిలో సంతకం చేసారు కానీ తేదీని పేర్కొనలేదు. అతను దానిని లక్నోలోని గౌరవ న్యాయమూర్తి కిద్వాయ్ కి పంపారు. "తీర్పు" వెలువడకముందే 1952 డిసెంబర్ 24న అతను మరణించారు. అతని మరణం తరువాత, 5 జనవరి, 1953న, అతని సోదర న్యాయమూర్తి కిద్వాయ్ ఆ తీర్పుని వెలువురి ద్దామని ఉద్దేశించారు, అతను దాని పై సంతకం చేసి తేదీ వేశారు. అతను దానిపై ఉంచిన తేదీ జనవరి 5, 1953, గౌరవ న్యాయమూర్తి భార్గవ . సంతకము అప్పటికే ఉంది మరియు తీర్పును చదివిన మరియు వాస్తవాలు తెలియని వారు ఎవరైనా గౌరవ న్యాయముర్తి భార్గవ. జనవరి 5, 1953న వెలువరించిన తీర్పుకి పార్టీ అని నిర్ధారిస్తారు. అప్పీల్ కొట్టివేయబడింది మరియు మరణశిక్ష ధృవీకరించబడింది. అప్పీల్‌ను విచారించిన ఇద్దరు న్యాయమూర్తులలో ఒకరు మరణించిన తర్వాత ఈ "తీర్పు" చెల్లుబాటు అవుతుందా అనేది ప్రశ్న,

వాదనలు విస్తృత పరిధిని కలిగి ఉన్నాయి , అయితే మేము ఈ కేసు యొక్క వాస్తవాలకు మాత్రమే పరిమితం కావాలని మరియు ఇక్కడ ఉత్పన్నమయ్యే పరిమితమైన అంశములను మాత్రమే వ్యవహరించాలని భావిస్తున్నాము.

తీర్పు వెలువరించడము అనే ప్రక్రియ చాలా పవిత్రమైనది , దానితో సంబంధం ఉన్న వ్యక్తి లేదా వ్యక్తులకు తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. ఒక క్రిమినల్ కేసులో ఇది తరచుగా స్వేచ్ఛ మరియు జైలు మధ్య వ్యత్యాసాన్ని సూచిస్తుంది , మరియు జైలు శిక్షతో శిక్ష విధించబడినప్పుడు , అది ఖైదీ యొక్క స్థితిని విచారణలో ఉన్న ఖైదీ నుండి దోషిగా మారుస్తుంది ; తీర్పు వెలువడిన క్షణం నుండి అతని శిక్షా కాలం కూడా ప్రారంభమవుతుంది. అందువల్ల ఈ పరిణామాలు ఎప్పుడు ప్రభావం చూపుతాయి అనేది ఖచ్చితంగా తెలుసుకోవడం అవసరం. ఆ కారణంగా , నిర్ణయం అమలులోకి వచ్చే విధానం మరియు సమయాన్ని నిర్ణయించడానికి నియమాలు రూపొందించబడ్డాయి మరియు తీర్పును వెలువరించిన కోర్టుకు సంబంధించినంత వరకు తుది నిర్ణయం అమలులోకి వస్తుంది.

ఒకే ఫలితాన్ని సాధించడానికి రూపొందించబడినఅప్పటికి ఈ నియమాలు అన్నీ ఒకేలా ఉండవు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ హైకోర్టు పరిధిలో ఉన్న కోర్టుల యొక్క పర్యవేక్షణ కలిగి ఉంటుంది. ఈ విషయము సెక్షన్ 366 మరియు 424లో నిర్దేశించబడింది , హైకోర్టులు తమ సొంత నిబంధనలను రూపొందించుకునే అధికారం కలిగి ఉంటాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 225 ప్రకారం అధికారం ఇప్పుడు ఇవ్వబడింది లేదా కొనసాగించబడింది .

అలహాబాద్ హైకోర్టు 1952 లో ప్రస్తుత నిబంధనలను రూపొందించింది. అవి ఆ సంవత్సరం సెప్టెంబర్ 15న అమల్లోకి వచ్చాయి. మాకు తీర్పు మరియు డిక్రీతో వ్యవహరించే అధ్యాయం VII లోని క్రింది వాటి తోనే సంబంధం ఉన్నాది, అవి నియమాలు 1-4.

ఈ నియమాలు నాలుగు వేర్వేరు పరిస్థితులను అందజేస్తాయి: ( 1) కేసు విచారించిన వెంటనే ఒకేసారి ప్రకటించబడే తీర్పుల కోసం ; (2) భవిష్యత్ తేదీలో నిర్ధారించేవి (3) తీర్పులు మౌఖికంగా చెప్పబడేవి మరియు (4)కొన్ని వ్రాసి చెప్పబడేవి. ఈ నియమాలు కొన్ని చోట్ల "ప్రకటించడము " మరియు మరికొన్ని చోట్ల "వెలువరించడం" అనే పదాన్ని ఉపయోగిస్తాయి. న్యాయవాది దీనిని పెద్దదిగా చూపించ ప్రయత్నించారు మరియు తీర్పు "ప్రకటించడం" మరియు "వెలువరించడము" అన్నవి రెండు వేర్వేరు విషయాలు అని చెప్పారు.

మేము ఈ నియమాలను చాలా సాంకేతికంగా చూడాలని భావించడం లేదు , ఎందుకంటే అవి అన్ని రూపొందిచినవి మరి అన్నీనియమాలే , మరియు న్యాయం యొక్క ముగింపులను మరింతగా పెంచడానికి చాలా సంకుచితంగా చూడకూడదు ; లేదా మరణం వంటి ప్రమాదాల వల్ల కలిగే స్వాభావిక లోపాలను నియంత్రించటానికి న్యాయస్థానాలలో అంతర్లీనంగా ప్రైవీ కౌన్సిల్ ఎత్తి చూపే అధికార పరిధిని తగ్గించాలని మేము కోరుకోము. జ్యుడీషియల్ కమిటీ యొక్క ఈ నిర్ణయం వాదనలలో ఆధారపడినందున మేము ఇక్కడ సంబంధిత భాగాన్ని ఉటంకిస్తాము. ఇది సంస్థ గోకల్ చంద్ v. సంస్థ నంద రామ్ ఏ.ఈ.ఆర్ 1938 పీ.సి 292 యొక్క 295వ పేజీలో ఉంది. వాస్తవాలు ఇక్కడ ఒకేలా లేవు ఎందుకంటే తీర్పు వాస్తవానికి బహిరంగ న్యాయస్థానంలో ఇవ్వబడింది మరియు బెంచ్‌ను ఏర్పాటు చేసిన ఇద్దరు న్యాయమూర్తులు హాజరై మరియు దానితో ఏకీభవించారు. అయితే దానిపై సంతకం చేయకముందే ఒక న్యాయమూర్తి సెలవుపై వెళ్లారు. నియమము ప్రకారము తీర్పు వెలువరించిన వెంటనే సంతకము చేసి తారీఖు వెయ్యవలసి ఉంటుంది.

వారి లార్డ్‌షిప్స్ ఇలా అన్నారు:– "అసత్యమైనవటికి కట్టుబడి ఉండకపోతే తీర్పు చెల్లదు అని నియమాలు లో చెప్పబడలేదు. కాబట్టి ఆశర్యపడవలసిన ఫలితానికి స్పష్టమైన మరియు ఖచ్చితమైన పదాలు అవసరం. అది వాస్తవానికి నియమంలో ఒక నిర్దిష్ట సమయాన్ని కూడా సూచించలేదు. అవసరన్నింబట్టి సమంజసమైన సమయానికి వదిలాశారు , నియమమూలు వాటి స్వభావము ని బట్టి పార్టీలకు తీర్పుపై గల హక్కులను ప్రభావితం చేయడానికి ఉద్దేశించబడలేదు. ఇది తీర్పు ఏమిటో నిర్ధారించడంలో నిశ్చయతను పొందేందుకు ఉద్దేశించబడింది. న్యాయమూర్తులు ఆ అంశానికి కట్టుబడి ఉండాల్సిన నియమం ఇది. ఆచరణలో న్యాయమూర్తులు తమ విధులు పాటించడంలో సందేహం లేదు. కానీ ప్రమాదాలు జరగవచ్చు. న్యాయమూర్తి తీర్పు ఇచ్చిన తర్వాత మరణించవచ్చు, కానీ దానిపై సంతకం చేయడానికి ఒక సహేతుకమైన అవకాశం కలిగి ఉంది. అటువంటి లోపాన్ని సరిచేయ్యటానికి న్యాయస్థానానికి స్వాభావిక అధికార పరిధిని కలిగి ఉండాలి. తీర్పుపై సంతకం చేయడానికి ముందు సెలవుపై వెళ్లిన న్యాయమూర్తి కేసు మరింత వ్యాఖ్యానించవలసి ఉంటుంది, అయితే కోర్టు యొక్క సౌలభ్యం మరియు (లిటిగంట్) కక్షిదారుల యొక్క ఆసక్తి కి ప్రాముఖ్యత ఇవ్వాలి. లోపం కేవలం ఒక క్రమరాహిత్యం. కానీ నిజానికి సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్లు 99 మరియు 108 ద్వారా అవరోధాన్నిఅధికమించాలి."

అది సివిల్ కేసు. ఇది నేరపూరితమైనది. కానీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 537, సెక్షన్ 99 మరియు 108 సివిల్‌లో చేసినట్లే క్రిమినల్ లో కూడా చేస్తుంది . వాటికి మూల సూత్రం ఒకటే. కానీ సాంకేతిక లోపం నివారించటానికి ఎన్నిఅదనపు ప్రయోజనాలు మరియు ప్రయత్నాలు చేసిన తరువాత

కూడా తీర్పు ఏమిటి అన్న ప్రశ్న అలా మిగిలి ఉంటుంది , ఎందుకంటే ఇది కేసును మరియు పార్టీల హక్కులు మరియు స్వేచ్ఛలను ప్రభావితం చేసే "తీర్పు" అది విషయం యొక్క ప్రధాన అంశం మరియు ప్రివీ కౌన్సిల్ చెప్పినట్లుగా , ఈ నిబంధనల యొక్క మొత్తం ఉద్దేశ్యం తీర్పు ఏమిటో నిర్ధారించడంలో నిశ్చయతను పొందడం. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 369 కారణంగా ఈ ప్రశ్న ఒక క్రిమినల్ కేసులో ఎప్పటికంటే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తుంది , ఇది "ఈ కోడ్ ద్వారా అందించబడిన విధంగా లేదా ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ద్వారా తప్ప , ఒక హైకోర్టు , లెటర్స్ పేటెంట్ లేదా అటువంటి హైకోర్టును ఏర్పాటు చేసే ఇతర సాధనం ద్వారా , ఏ న్యాయస్థానం , తన తీర్పుపై సంతకం చేసినప్పుడు, క్లరికల్ లోపాన్ని సరిదిద్దడానికి తప్ప దానిని మార్చదు లేదా సమీక్షించదు.

మా అభిప్రాయం ప్రకారం, ఈ సెక్షన్‌లో తీర్పు అనేది బహిరంగ న్యాయస్థానంలో అధికారికముగా "ప్రకటించడము" లేదా "వెలువరించడము" ద్వారా పార్టీలకు మరియు ప్రపంచానికి మొత్తముగా తెలియజేయబడిన కోర్టు యొక్క తుది నిర్ణయం. ఇది ఒక న్యాయపరమైన చర్య , ఇది న్యాయపరమైన మార్గంలో నిర్వహించబడాలి. ఉచ్చారణ లేదా వెలువరించబడిన విధానంలో చిన్న అవకతవకలు పర్వాలేదు కానీ విషయం యొక్క సారాంశం తప్పనిసరిగా ఉండాలి: అది మసకగా లేదా ఊహకు వదిలివేయబడకూడదు లేదా అస్పష్టంగా ఉండకూడదు. మిగిలినవి దానిని రికార్డ్ చేయవలసిన విధానం ప్రకారం, సంతకం మరియు ముద్రను ప్రామాణీకరించే విధానంగా , వాటి విషయాలు మరియు పరిస్థితులు గురించి నిశ్చయత పొందేందుకు రూపొందించిన నియమాలు , అవి సరి చెయ్యవచ్చు ; కానీ కఠినమైనవి మాత్రం కాదు , అనగా అధికారిక నిర్ణయాలు , సమాచారం మరియు దాని విషయాలు బహిరంగ కోర్టులో న్యాయపరమైన మార్గంలో అధికారికంగా ప్రకటించబడ్డ నిర్ణయాలు. ఇది ఎట్టి పద్దతి లోజరగాలి అన్న పట్టింపు లేదు. కొన్ని కోర్టులలో తీర్పు మౌఖికంగా ఇవ్వబడుతుంది లేదా చదవబడుతుంది, కొన్నింటిలో ఆపరేటివ్ పోర్షన్ మాత్రమే ఉచ్చరిస్తారు , కొన్నింటిలో తీర్పుపై పార్టీలకు నోటీసు ఇచ్చిన తర్వాత మరియు తనిఖీ కోసం ఇచ్చిన రోజుల పాటు డ్రాఫ్ట్‌ను టేబుల్‌పై ఉంచిన తర్వాత మాత్రమే సంతకం చేయబడుతుంది.

కాబట్టి ఒక ముఖ్యమైన అంశం లేవనెత్త బడుతుంది. అలా ఉచ్చరించే లేదా తెలియజేసే నిర్ణయం అట్టి సమయము లో కోర్టు యొక్క మది నుండి ఉత్పన్నమైన న్నట్లు స్పష్టంగా తెలియవలసి ఉంది. డెలివరీ చేసే విధానం లేదా పద్దతి పై మేము ఎటువంటి ఒత్తిడిని చూపడం లేదు , ఎందుకంటే అది బహిరంగ న్యాయస్థానంలో న్యాయపరమైన మార్గంలో జరగాలని చెప్పడం తప్ప , అది దాని సారాంశం కాదు. అయితే, అది వెలువరించిన సమయంలో కోర్టు యొక్క మది నుండి వచ్చినట్లు స్పష్టముగా ఉండాలి. తీర్పు అన్నది విచారణ తర్వాత కోర్టు చేసే మొదటి న్యాయపరమైన చర్య ఇదే కాబట్టి మేము

ఇలాతరచుగా చెప్పడమైనది. తీర్పు అమలు కావటానికి గల ప్రభావిత అంశాలలో ఇప్పటి వరకు జరిగినవి మినహా మిగిలనివి అన్నియు కోర్టు వెలుపల జరిగినవి మరియు తీర్పును ప్రభావితపూర్వముగా భావించలేము. వారు ముసాయిదాలను వ్రాయవచ్చు మరియు మార్పులు చేసుకోవచ్చు. అవి కూడా తీర్పులు కావు , ఎంత భారీగా మరియు తరచుగా సంతకాలు చేసి ఉండవచ్చు. తుదిగా అమలు జరగవలసిన చర్య అనేది బహిరంగ కోర్టులో అధికారికంగా ప్రకటించ బడినది మాత్రమే , అది కోర్టుయొక్క అమల బరచ వలసిన నిర్ణయంగా పరిగణించబడుతుంది. అదియే"తీర్పు"అనబడతాది.

ఇప్పుడు తీర్పు వెలువడిన క్షణం వరకు న్యాయమూర్తులకు తమ మనసు మార్చుకునే హక్కును కలిగి ఉంటారు. ఒక విధమైన ఒప్పంద భాద్యత నుండి వైతోలగడానికి(లోకస్ పానిటీనియా) లేదు మరియు నిజానికి చివరి నిమిషంలో మార్పులు కొన్నిసార్లు జరుగుతాయి. అయితే, , చాలా ముసాయిదా తీర్పుపై ముందే సంతకం చేసి ఉండవచ్చు , అది న్యాయస్థానం లో తీర్పుని అధికారికంగా వెలువరించే వరకు అది ముసాయిదా తప్ప మరొకటి కాదు. అప్పుడే అది పూర్తి స్థాయి తీర్పుగా పరిగిణించ బడుతుంది మరియు అమలు చేయబడుతుంది. తీర్పును "ప్రకటించే" న్యాయమూర్తి లేదా సోదర న్యాయమూర్తి దానిని వెలువరించే సమయానికి తప్పని సరిగా కోర్టు సభ్యునిగా ఉనికిలో ఉండాలి , తద్వారా అతను అవసరమైతే మనసు మార్చుకున్నాని , తీర్పుని వెలువరించడానిని ఆపివేయవచ్చు. అతను కోర్టులో భౌతికంగా హాజరు కానవసరం లేదు , కానీ అతను కోర్టు సభ్యునిగా ఉనికిలో ఉండాలి మరియు తీర్పు వెలువరించే, ఆపివేసే స్థితిలో ఉండాలి మరియు అతని వైపు చివరి నిమిషంలో ఏదైనా మార్పు వచ్చినట్లయితే మార్పును ప్రభావితం చేయవచ్చు. అతను ఒక డ్రాఫ్ట్‌ను అందజేసి, దానిపై సంతకం చేసి, తన అభిప్రాయాల యొక్క చివరి వివరణగా ఉండాలని అతను భావిస్తున్నట్లు సూచించినట్లయితే , అతను జీవించి ఉండి అతని మనసు మార్చుకునే స్థితిలో ఉన్నట్లయితే , తీర్పు వెలువరించే సమయంలో అవి ఇప్పటికీ అతని అభిప్రాయాలు అని భావించవచ్చు. కానీ దానిని నిరోధించడానికి ఎటువంటి చర్యలు తీసుకోదు. అయితే ఇకపై అలా చేసే పరిస్థితి లేకుంటే ఆయన మనసు మార్చుకునేది కాదని ఎవరూ ఊహించలేరు. న్యాయమూర్తి యొక్క బాధ్యత చాలా విస్తృతమైనది మరియు ఒక వ్యక్తి యొక్క జీవితం మరియు స్వేచ్ఛ అతని నిర్ణయంపై ఆధారపడి ఉన్నపుడు ఏదీ అవకాశం లేదా సందేహం లేదా ఊహకు వదిలివేయ బడకూడదు ; అలాగే ప్రజావిధానం పై ప్రశ్నఇమిడి ఉంది . మేము సూచించినట్లుగా, కేసును విచారించిన సోదర న్యాయమూర్తికి కొన్ని సార్లు ముసాయిదా (డ్రాఫ్ట్) , మరి కొన్నిసార్లు సంతకం చేసిన ముసాయిదా (డ్రాఫ్ట్) ను పంపడం తరచుగా ఆచారం. ఇది కేవలం అతని సమాచారం కోసం లేదా పరిశీలన మరియు విమర్శల కోసం కావచ్చు. కేవలం ముసాయిదా(డ్రాఫ్ట్) మీద సంతకం ఒక్కటి తప్పని సరిగా అతని మదిని సూచించదు. న్యాయమూర్తి పంపిన ముసాయిదా అతని తుది మరియు మార్చలేని

అభిప్రాయాన్ని పొందుపరచడానికి ఉద్దేశించబడిందా లేదా అతను అలిఖిత అవగాహనతో పంపిన తాత్కాలిక ముసాయిదా మాత్రమే అని ఉద్దేశించబడిందా అనే దాని పై విచారణకు అవకాశం ఉంచడం ప్రజా విధానానికి విరుద్ధమని మేము భావిస్తున్నాము. తీర్పు వెలువడే ముందు అతని మదిలోని తాజా ఆలోచన వలన మనసు మార్చుకునే స్వేచ్ఛ ఉంది.

సంవత్సరం 1867 లో మహ్మద్ అకిల్ v. అసదున్నిస్సా బీబీ( 1) లో తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన కలకత్తా హైకోర్టు యొక్క ఫుల్ బెంచ్ ఇలాంటి అభిప్రాయాలనే వ్యక్తం చేసింది. ఆ కేసులో , బెంచ్‌ను ఏర్పాటు చేసిన ఏడుగురు న్యాయమూర్తులలో ముగ్గురు కోర్టు రిజిస్ట్రార్‌కు సంతకం చేసిన తీర్పులను అందజేశారు. తీర్పు వెలువడకముందే , వారిలో ఇద్దరు పదవీ విరమణ చేయగా, ఒకరు మరణించారు. ఆ ముగ్గురు న్యాయమూర్తుల ముసాయిదాలను కోర్టు తీర్పులుగా ఆమోదించవచ్చో లేదో పరిశీలించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ఫుల్ బెంచ్‌ను ఏర్పాటు చేశారు. వారితో పాటు కేసును విచారించిన గౌరవ న్యాయమూర్తి సెటన్–కెర్ జె.ఇట్లు అన్నారు:

"ఖచ్చితంగా నాకు గుర్తున్నంత వరకు , వారు చాలా తీవ్రంగా పరిగణించిన విషయంపై పూర్తి నిర్ణయం తీసుకున్నట్లు కనిపించారు మరియు తుది నిర్ణయం తీసుకోవడానికి వారికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. అయితే వారు తదుపరి పరిశీలనలో తమ అభిప్రాయాలను మార్చుకోక పోవచ్చు అని చెప్పటానికి నేను సిద్దముగా లేను..." (పేజీ 13).

(1)(9 W.R 1 F.B)

అయినప్పటికీ, ఆ ముగ్గిరి అభిప్రాయాలను అధికారిక పరిదిలో తీర్పులుగా పరిగణించలేమని తొమ్మిది మంది న్యాయమూర్తులు ఏకగ్రీవంగా పేర్కొన్నారు. మా అభిప్రాయం ప్రకారం , గౌరవ న్యాయమూర్తి జాక్సన్ . ఈ మాటలలో చట్టాన్ని సరిగ్గా వ్యక్తం చేశారు:–

"అయితే బహిరంగ కోర్టులో తీర్పులు వెలువరించడం మరియు ప్రకటించడం అన్నది తప్పని సరిగా ఆచరణలో పెట్టవలసిన అవసరము ఉందని నేను ఎల్లప్పుడూ భావించాను. స్పష్టంగా , ఈ అప్పీళ్లపై తీర్పు ఇవ్వడానికి ఈ రోజు మొదటి మరియు ఏకైక సారి కలుసుకున్నాము ; మరియు. ప్రశ్నకి ముందుగా మరణించిన లేదా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు ఈ రోజు కోర్టులో ఇవ్వబోయే ( 1) 9 WRI (FB) తీర్పులో చేరలేరు మరియు దాని నుండి తమ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయలేరు అని నాకు అనిపిస్తున్నది."(పేజీ 5).

పీకాక్ సి జె 30వ పేజీ లో అంశాన్ని లేవనెత్తరు:

"కోర్టును రూపొందించే న్యాయమూర్తుల యొక్క వ్యక్తిగత వాదనలు , వ్యక్తీకరణలు మరియు అభిప్రాయాలు అన్నవి తీర్పులు కావు. చట్టం దృష్టిలో తీర్పుఅన్నది మొత్తం కోర్టు యొక్క తుది నిర్ణయం. తొమ్మిది మంది న్యాయమూర్తులు మరియు తొమ్మిది తీర్పులు ఉన్నందున కాదు. ఒక సాధారణ న్యాయస్థానం కూర్చబడిన అనేక మంది న్యాయమూర్తులలో ప్రతి ఒక్కరు విడివిడిగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు, వారు అందరూ సమావేశమైనప్పుడు, ఇప్పటికీ ఒక తీర్పు మాత్రమే ఉంది , ఇది ఒక డిక్రీకి పునాది. అది లేకపోతే, మరియు ప్రతి ఒక్కరు ప్రస్తుత సందర్భంలో పంపబడిన లిఖిత అభిప్రాయము ఒక తీర్పు అయి , ఒక కేసులో తొమ్మిది తీర్పులు అవుతాయి , కొన్ని ఒక విషయం మరియు మరొకటి నిర్ణయిస్తాయి మరియు ప్రతి న్యాయమూర్తి తన స్వంత తీర్పును విడిగా సమీక్షించవలసి ఉంటుంది , ఒకవేళ సమీక్ష కోసం దరఖాస్తు చేయవలసి వస్తే."

ఆ కేసులో గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తుల నుండి వచ్చిన ప్రతిదానితో మేము ఏకీభవించము కానీ, పైన చెప్పబడిన పారాలు (పసాజెస్) నిజమైన నియమాన్ని కలిగి మరియు దానికి గల కారణాలను క్లుప్తంగా వివరిస్తున్నాయి.

తీర్పు వెలువడిన వెంటనే , అది కోర్టు యొక్క అమలు జరపవలసిన ప్రకటన అవుతుంది. ఆ తర్వాత దానిని ఏ విధంగా ప్రామాణీకరించాలి మరియు నిర్ధారించాలి అన్నది చట్టము ద్వారా తెలుస్తుంది. దీనికి సంబంధించిన నియమాలు భిన్నంగా ఉంటాయి కానీ అవి విషయం యొక్క సారాంశాన్ని ఏర్పరచవు మరియు వాటిని నిర్వహించడంలో అక్రమాలు ఉంటే అది నయం చేయబడుతుంది. అందువల్ల, ఒక తీర్పుపై సంతకం చేయనట్లయితే మరియు అనుకోకుండా చర్య తీసుకోబడి, అమలు చేయబడితే , దానిపై జరిగే విచారణలు చెల్లుబాటు అవుతాయి , ఎందుకంటే అది చెల్లుబాటు అయ్యే విధంగా అందించబడినట్లు చూపగలిగితే, తీర్పు విధానంలో లోపాలు ఉన్నప్పటికీ దాని తదుపరి ప్రమాణీకరణ ప్రకారము సరిగ్గా ఉంటుంది.

తీర్పు వెలువరించిన తర్వాత పునఃసమీక్ష చేసే ఏర్పాటు ఉన్నాది. ఒక ఏర్పాటు ఏమిటంటే స్వేచ్ఛగా ఎటువంటి లాంఛనము లేకుండా కొంత భాగముగాని , పూర్తిగా కానీ మార్చవచ్చును , మరియు సంతకం చేయని పక్షంలో పార్టీలకు నోటీసు పునర్వాదన చేయవచు , మరొకటి ఏమిటంటే , సంతకం చేసిన తర్వాత సరైన సమీక్ష అన్నది సివిల్ కేసులలో ఉంటుంది కానీ క్రిమినల్ కేసులలో ఉండదు ; కానీ సమీక్ష, ఒక వేళ ఉంటే చాలా పరితమైన కారణాలపై మాత్రమే అనుమతించబడుతుంది. కానీ ఈ కేసులో కేవలం ఒక న్యాయమూర్తి చనిపోయాడని మరియు అతని తీర్పును సమీక్షించలేననే వాస్తవం ఇప్పటికే జారీ చేయబడిన మరియు ప్రభావవంతంగా మారిన తీర్పు యొక్క ప్రామాణికతను ప్రభావితం

చేయదు. ఈ కారణంగా డెలివెరీ చేయబడని మరియు అమలులోకి రాని తీర్పులకు మరియు ఉన్న వాటికి మధ్య వ్యత్యాసం ఉంది. మునుపటి కేసులో , మార్పు కోర్టు వెలుపల జరిగింది. ఇది న్యాయపరమైన చర్యకాదు. ఇది తుది ముగింపుకు చేరుకునే ప్రక్రియలో భాగం మాత్రమే ; బహిరంగ న్యాయస్థానంలో న్యాయమూర్తుల మనస్సు యొక్క అధికారిక ప్రకటన లేదు మరియు తత్ఫలితంగా చర్య తీసుకోగల "తీర్పు" లేదు. కానీ వెలువరించిన తర్వాత పార్టీలకు నోటీసు లేకుండా మార్పు చేయబడదు మరియు విచారణ బహిరంగంగా జరగాలి , మరియు ఎటువంటి మార్పు లేనట్లయితే , అంతిమమైనది మరియు నిశ్చయాత్మకమైనది మరియు ఒకేసారి చర్య తీసుకోవచ్చు. తేడా ఇది , ఒక సందర్భంలో , ఒకరికి తెలియకపోవచ్చు మరియు అది ప్రజా విధానానికి విరుద్ధం , లేదా అని విచారించవచ్చు తీర్పు యొక్క ముసాయిదా అనేది న్యాయమూర్తి యొక్క తుది ముగింపు లేదా మార్పు మరియు మార్పుకు లోబడి ఉన్న తాత్కాలిక అభిప్రాయం మాత్రమే. రెండో సందర్భంలో , న్యాయమూర్తి బహిరంగంగా తన మనస్సును ప్రకటించాడు మరియు అందువల్ల పార్టీలకు నోటీసు లేకుండా మరియు వినకుండా దానిని మార్చలేరు అది అవసరమైనప్పుడు మళ్లీ ; మరియు మార్పు లేనట్లయితే తీర్పు అమలులో కొనసాగుతుంది. మార్పు ద్వారా మేము నిర్ణయం యొక్క మార్పు అని అర్థం మరియు కేవలం తార్కికంలో కొంత భాగాన్ని జోడించడం లేదా తీసివేయడం కాదు.

5 జనవరి, 1953న గౌరవ న్యాయమూర్తి కిద్వాయి, ఇచ్చిన తీర్పు చెల్లుబాటు అయ్యే తీర్పు కాదని, ఎందుకంటే బెంచ్‌లోని ఇతర సభ్యుడు దానిని వెలువరించడానికి ముందే మరణించాడని మా ముగింపు.

అప్పీల్ అనుమతించబడింది మరియు దాని తీర్పుగా భావించే హైకోర్టు యొక్క ఉత్తర్వు పక్కన పెట్టబడింది. అప్పీల్‌ను విచారించిన ధర్మాసనం మరియు ధృవీకరణ ప్రక్రియలు చెల్లుబాటు అయ్యే తీర్పును అందించడం ఇకపై సాధ్యం కానందున , మేము ఈ కేసును తిరిగి విచారించి సరైన తీర్పును అందించడానికి హైకోర్టుకు తిరిగి పంపుతాము.

గౌరవ న్యాయమూర్తి బోస్ 1953 నవంబర్ 23 నాటి ఉత్తర్వు. మే 25, 1953 నాటి నిలుపుదల [స్టే] కోసం చేసిన ఆర్డర్ ఇప్పుడు విస్తరించినది. అప్పీల్ యొక్క చెల్లుబాటు అయ్యే నిర్ణయం మరియు చెల్లుబాటు అయ్యే నిర్ధారణ లేనందున మరణశిక్ష అమలు చేయబడదు. హైకోర్టులో అప్పీలు చేసినప్పుడు ఉన్న స్థితి అలాగే ఉంది. రెండవ మరియు మూడవ అప్పీలుదారులు న్యాయస్తానంలో తమ బెయిల్‌కు లొంగిపోతారు, ఎందుకంటే వారు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసినప్పుడు వారు వున్న స్తితి / స్థానానికే వచ్చినందున.

అప్పీల్ అనుమతించబడింది.

అప్పీలుదారు ఏజెంట్: నౌనిత్ లాల్.

ప్రతివాదికి ఏజెంట్: సీపీ లాల్.